# జనరల్

NEWS

## తెలంగాణ రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీల వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయానికి గురిచేసి అవమానించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

డాక్టర్ కరాటే రాజు నాయక్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్

మరియుగిరిజన చైతన్య వేదిక అధ్యక్షుడు

**తెలంగాణ వీణ/ఓయూ:**



తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు ప్రకటించిన వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని కరాటే రాజు నాయక్ తెలిపారు..ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు పాత్రికేయు సమావేశంలో డాక్టర్ కరాటే రాజు నాయక్ మాట్లాడుతూ ఎలాంటి అనుబంధ కళాశాలలు లేని ప్రభుత్వ గుర్తింపు కూడా సరిగా లేని మహిళ యూనివర్సిటీ కి గొప్ప ప్రతిభ ఉన్న గిరిజన మహిళ ప్రొఫెసర్ అయిన ప్రొఫెసర్ సూర్యధనున్జాయ్ కి ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ఇవ్వడమంటే గిరిజన మహిళ ప్రొఫెసర్ ని అవమానించడమే అవుతుంది అని కరాటే రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు,అదేకాక రాష్ట్రంలో 9 యూనివర్సిటీలకు %జఒ% లకు గాను ఒక్క గిరిజన ప్రొఫెసర్ ని కూడా వీసీ గా నియమించకపోవడం సిగ్గు చేటు అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి గిరిజనులకు ముఖ్యంగా బంజారా ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాడని అందుకు ఉదాహరణలు విద్య కమిషన్ లో ఒక్క బంజారా ప్రొఫెసర్ కి కానీ విద్యావంతులకు ఇవ్వకపోవడం అలాగే ఎడ్యుకేషన్ అడ్వైసరి కమీటీలో మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో కూడా ఒక్క గిరిజన మేధావులకు ఇవ్వకపోవడం గిరిజనులకు అవమానించడమే అవుతుందని కరాటే రాజు నాయక్ తెలిపారు, ప్రతి తండా కదిలి గిరిజన ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ని చేసి అధికారం ఇస్తే 10 నెలలుగా 12 శాతం ఉన్న గిరిజనులకు గిరిజన శాఖాకు గిరిజన మంత్రి లేకపోవడంతోనే ఇది గిరిజన వ్యతిరేక ప్రభుత్వం అని తెలుస్తుంది.. గిరిజన శాఖకు బంజారా మంత్రిని చేయకపోతే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దింపుదు ఖాయమని కరాటే రాజు నాయక్ హెచ్చరించారు.

## యూనివర్సిటీ వీసీల నియామకాల్లో మాలలకు తీవ్ర అన్యాయం

### డాక్టర్ మంచాల లింగస్వామి, అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు ప్రకటించిన వీసీల నియామకాల్లో మాలలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి మాట్లాడుతూ "తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు నియమించిన వీసీల నియామకాల్లో మాలలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో యావత్తు మాల సమాజం కాంగ్రెసు పార్టీకి వెన్నుముకగా నిలబడింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలకమైన పాత్ర పోషించింది.కానీ కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాలలను పూర్తిగా విస్మరించింది. నిన్న రాష్ట్రంలోని తొమ్మిది యూనివర్సిటీలకు వీసీలను ప్రకటిస్తే ఒక్క మాల ప్రొఫెసరును కూడా ఎంపిక చేయకపోవడం శోచనీయం. తెలంగాణ ఉద్యమంలో విద్యావంతులుగా, మేధావులుగా తమ రచనలతో, ప్రసంగాలతో ఉద్యమానికి ఊపిరి పోసిన మాల ప్రొఫెసర్లను ప్రభుత్వం విస్మరించడం సిగ్గు చేటు. ఇంకా వీసీలను ప్రకటించని జే.ఎన్.టి.యు, డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జే.ఎన్.ఏఫ్.యు, వెటర్నరీ యూనివర్సిటీ, కాళోజీ హెల్త్ యూనివర్సిటీల్లో మాలలకు తగిన అవకాశం కల్పించి ముగ్గురిని వీసీలుగా నియమించాలి. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీని మాల వ్యతిరేక పార్టీగా ప్రకటించి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓడిస్తామని" హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో అంసా రాష్ట్ర కార్యదర్శి నీరడి సూర్యం, ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, రాష్ట్ర నాయకులు దుగ్గి సురేష్, గాజుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## డీ సి సి అధ్యక్షున్ని కల్సిన శ్రీ దుర్గా ఎం.డి.

**తెలంగాణా వీణా హైదారాబాద్**

పీ సి సి అధ్యక్షులు గా పదవీ బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శ్రీ దుర్గా సొల్యూషన్ ఎం.డి. జోగన్ పల్లి సంతోష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నొ ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, ఓపిక తో పని చేసిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు డి సీ సీ అధ్యక్షులు రావడం ఆనందంగా ఉందని,ఆయన మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని వివరించారు.




# కబ్జా కోరల్లో జవహార్ నగర్ ప్రభుత్వ భూమి ...

- విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు- బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం

- చట్టానికి సవాల్ విసురుతున్న అక్రమార్కులు- కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికుల విజ్ఞప్తి

**తెలంగాణవీణ, జవహర్ నగర్ :**




రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే జవహర్ నగర్ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,గత కలెక్టర్ ఆదేశానుసారం ప్రకారం 645, 646, సర్వే నెంబర్లకు చెందిన సుమారు రెండు ఎకరాల భూమిని ప్రభుత్వ స్థలంగా గుర్తించి, ఈ ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా కబ్జా చేసేందుకు సాహసిస్తే ఎవరైనా ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ కాప్రా తహసిల్దార్ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది, ప్రభుత్వ భూముల పరిరక్షనే ధ్యేయంగా గతంలో కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఈ ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తే, నేటి కాప్రా మండల తహసిల్దార్ విధి నిర్వహణలో కోట్ల విలువ చేసే 645, 646, సర్వే నెంబర్లకు చెందిన ఈ ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురి కావడంతో పాటు, పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారుతున్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం చీమ కుట్టినట్లు కూడా చెలించకపోవడంలో ఆంతర్యం ఏమిటి,..? అనే అనుమానాలు స్థానికుల నుండి వ్యక్తమవుతున్నాయి

### అధికారుల తీరు పట్ల అనుమానాలు

లక్షలు వెదజల్లైనా కోట్లు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా ఈ కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసే పన్నాగంలో భాగంగా, అక్రమార్కులు అందజేసే ముడుపులకు ముచ్చటపడి అధికారులు ప్రభుత్వం ఇచ్చే జీతాల కన్నా అక్రమ మార్గంలో వచ్చే అధిక సంపాదనకు ఆసక్తి చూపుతూ విధి నిర్వహణలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారా...? అనే అనేకమైన అనుమానాలు స్థానికుల నుండి వ్యక్తం అవుతున్నాయి, రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి అక్రమ సంపాదనకు ఆసక్తి చూపకుండా ప్రభుత్వ భూముల పరిరక్షనే ధ్యేయంగా విధులు నిర్వహించిన ఎడల, 645, 646, సర్వే నెంబర్లకు చెందిన ఈ ప్రభుత్వ స్థలం ఎలా అక్రమార్కుల హస్తగతం అవుతుంది...? అక్రమ నిర్మాణాలు ఎలా వెలుస్తున్నాయి...? అనే నిలదీతల పర్వం మొదలైంది, ఈ ప్రభుత్వ స్థలంలో వెలసిన నిర్మాణాలను పూర్తిస్థాయిలో తొలగించి ఈ స్థలం కబ్జాకు పాల్పడిన అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అధికారులు అక్రమ సంపాదనకు ఆసక్తి చూపుతూ, విధి నిర్వహణలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారు అనడానికి, ఈ ప్రభుత్వ స్థలం కబ్జాకు గురి కావడంతో పాటు ఈ స్థలంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు నిలువెత్తు నిదర్శనాలు కాదా...? అని మండిపడుతున్నారు

### బోర్డులు నాటారు రక్షణ మరిచారు....

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో గల పలు సర్వే నెంబర్లకు చెందిన భూములను ప్రభుత్వ భూములుగా




...తున్రాయింగా తొలగించి అక్రమ నిర్మాణాల పర్వం ఏదేచ్ఛగా కొనసాగిస్తున్నారు, చట్టం మా చుట్టమే అన్నట్లుగా అక్రమార్కులు దుర్మార్గంగా ఇంతటి బరితెగింపుకు పాల్పడుతున్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులు ముడుచుకొని చోద్యం వహించడంలో ఆంతర్యం ఏమిటీ...? ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ అధికార

...మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, ఈ విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు కృషిచేసి ఇట్టి స్థలాన్ని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో నివాసితులై ఉన్న ప్రజల అవసరాలు నిమిత్తం వినియోగించాలని జవహర్ నగర్ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

## నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట మహొూత్సవానికి అతిరధులకు ఆహ్వానం

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఈ నెల 25,26,27 తేదీలలో జరగనున్న విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి ముఖ్యతిదులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ మరియు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజిరెడ్డి, శ్రీనివాస్ నాయక్, చంద్రశేఖర్, అశోక్, గుప్తా, సురేందర్, రమేష్, చారీ, ధాత్రాద్రి మరియు ఆలయ కమిటీ సభ్యులు





## ఘనంగా ఇంటర్ స్కూల్ కాంపిటీషన్స్

### బాస్కెట్ బాల్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నిలుగొండ సాకేత్ గౌడ్

**తెలంగాణ వీణ/నాచారం:**

అకాడమిక హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన 11 వ మెగా కాంపిటీషన్ హర్యానా లో ఘనంగా నిర్వహించిన బాస్కెట్ బాల్, ఇతర పోటీలలో "చాంపియన్ షిప్ ట్రోఫీ" ని కైవసం చేసుకున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా బ్యాట్మెంటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ పద్మ భూషణ్ గ్రహీత విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరంతరం సాధన.. తల్లిదండ్రుల సహకారంతో విజయం పొంద వచ్చని తెలిపారు.చిన్న క్రాంతి కాలానికి చెందిన నిలుగొండ సాకేత్ గౌడ్ బాస్కెట్ బాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాందించారు.స్కూల్ యాజమాన్యం ఈ విజయోత్సవాన్ని తలితండ్రుల సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి,మేడిపల్లి సీఐ గోవింద్ పాల్గొని క్రీడల్లో పాల్గొన్న గెలుపొందిన సాకేత్ గౌడ్ కు మిగితా విద్యార్థులకు పతకాలను అందజేశారు.అదేవిధంగా విద్యార్థులను అభినందించారు. పాఠశాల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యారులు మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని తెలిపారు.



## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

### పోలీసుల అదుపులో నలుగురు, ఇరువురు పరార్

**తెలంగాణవీణ , మద్దూరు :**

మండల పరిధిలోని మర్మముల గ్రామ శివారులో పేకాట స్థావరాలపై మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు . ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం ... మర్మముల గ్రామ శివారులో పేకాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరాలపై దాడి చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారని తెలిపారు. మర్మముల గ్రామానికి చెందిన ఇప్ప నిష్కాంత్ రెడ్డి, గాజుల యాదగిరి, హైదరాబాద్ కు చెందిన వంగ రమేష్, చేర్యాలకు చెందిన ఉప్పునూరి శ్రీధర్లను అదుపులోకి తీసుకోగా, ఇద్దరు వ్యక్తులు శ్రీధర్, రమేషులు పరారైనట్లు ఉన్నట్లు తెలిపారు, నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.16,990 లు, 5 మొబైల్ ఫోన్లు, 2 కార్లు, 3 మోటార్ సైకిళు ్ళ స్వాధీనం చేసుకున్నారు .

